

క్లుప్తంగా

చీరల పంపిణీ

వరంగల్: క్రిస్మస్ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 27 డివిజన్‌లో పేద వితంతువులకు చీరలను టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ మంగళవారం పంపిణీ చేశారు. కొండా దంపతుల ఆదేశాల మేరకు చీరలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాజర్, మోహన్‌రావు, లయన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తులు..

ఖిలా వరంగల్: క్రిస్మస్ సందర్భంగా మంగళవారం 37వ డివిజన్ తూర్పుకోటలో డివిజన్ పారిశుద్ధ్య కార్మికులకు కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో బోగి సురేష్, చందర్, పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

న్యూశాయంపేట : మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనాన్ని అమలు చేయాలని మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.సారంగపాణి, ఏ.ధర్మరాజులు డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండలోని ఏఐటీయూసీ కార్యాలయంలో యూనియన్ జిల్లా సమితి అత్యవసర కార్యవర్గ సమావేశంలో ఏలియా, యాదమ్మ, ఎల్లస్వామి పాల్గొన్నారు.

టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విల్సన్

కాజీపేట అర్బన్ : తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట సమి తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కాజీపేట మండలం అయోధ్యపురం గ్రామానికి చెందిన జెరిపోతుల విల్సన్‌మాదిగను నియమిస్తు టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభాకర్‌కు విల్సన్‌మాదిగ కృతజ్ఞతలు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

విద్యారణ్యపురి: హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మైక్రోబయాలజీలో ఒక పోస్టుకు, కంప్యూటర్ సైన్స్ విభాగంలో (కంప్యూటర్ అప్లికేషన్స్) ఒక పోస్టులకు అతిథి అధ్యాపకులుగా నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 31న సాయంత్ర 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మతిస్థిమితం లేని మహిళ అదృశ్యం

వరంగల్ క్రైం : హనుమకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈనెల 22న మతిస్థిమితం లేని మహిళ పద్మాక్షిగుండం వద్ద అదృశ్యమైనట్లు హనుమకొండ ఇన్‌స్పెక్టర్ సతీష్ తెలిపారు. వరంగల్ రంగంపేటకు చెందిన చెరుకుపల్లి శోభన (35) ఈనెల 22న కుటుంబ సభ్యులతో కలిసి పద్మాక్షి గుండం ప్రాంతంలో బయటి వంటలకు వచ్చి తప్పిపోయినట్లు ఆయన తెలిపారు. వివరాలు తెలిసిన వారు హనుమకొండ పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

కొత్తవాడలో వీర్‌బాల్ దివస్

రామన్నపేట : ప్రధాని మోదీ పిలుపు మేరకు కొత్తవాడలోని రైసింగ్ సైన్ హైస్కూల్‌లో నిర్వహించిన వీర్‌బాల్ దివస్-2024 వేడుకల్లో వీర్‌బాల్ దివస రాష్ట్ర కోకన్వీనర్ డాక్టర్ వన్నాల వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే హింధు ధర్మం కోసం నిలబడి పోరాడిన యోధులు బోరవర్‌సింగ్, ఫాతేసింగ్‌లు అని ఆయన అన్నారు.

రైళ్లపై రాళ్ల దాడి చేయొద్దు

ఖిలా వరంగల్ : వరంగల్ రైల్వేస్టేషన్ చింతల పల్లి పరిధిలో రైల్వే పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం రాళ్ల దాడిపై స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టేషన్ ఎస్సై వెంకటేశ్వర్లు హాజరై స్థానిక ప్ర జలకు రైలుపై రాళ్లు విసిరివేయడం, నిర్లక్ష్యంగా పట్టాలు దాటడం వంటి పనులు చేయొద్దన్నారు.

డీలర్లు అండగా ఉండాలి

ఖిలా వరంగల్: రైతులకు ఫెర్టిలైజర్స్, అండ్ ఫెస్టిసైడ్స్ డీలర్లు అండగా ఉండాలని, నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు అందజేయాలని రాష్ట్ర రైతు రుణవిమోచన కమిషన్ మాజీ చైర్మన్, జిల్లా డీలర్ల ఆసోసియేషన్ అధ్యక్షుడు నాగూర్ల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం వరంగల్ శివనగర్‌లోని సాయికన్వెన్షన్ హాల్‌లో నవత ఆగ్రో కెమికల్స్ ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ల డీలర్ల సమావేశం జరిగింది.

కేయూలో నిరసన

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో కామన్‌మెస్‌లో మంగళవారం రాత్రి 8-25గంటలకే భోజనం అయిపోయిందని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లాప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ఆరోపించారు. కొంతమంది విద్యార్థులకు భోజనం లభించలేదని భోజనం అయిపోవటంతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశామన్నారు. కామన్ మెస్‌లో ఖాళీ పాత్రలను చూపుతూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్, ఎస్ఎస్‌యూజిల్లా అధ్యక్షుడు సాయికుమార్, ఎంఎస్ఎఫ్ కేయూ అధ్యక్షుడు కుమ్మరిశ్రీనాథ్, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి బీరెడ్డి యశ్వంత్ పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జిల్లాల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. వరంగల్‌లోని ఏనుమాముల మార్కెట్, కాజీపేట, కేయూ, హసన్‌పర్తి, మడికొండ, ఖిలావరంగల్ ప్రాంతాలతో పాటు పలు చోట్ల కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. పలు చోట్ల పండ్లు, చీరెలు పంపిణీ చేశారు. క్రైస్తవ బాలలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మార్కెటింగ్ శాఖ డీడీఎం పద్మావతి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పి.నిర్మలలు జెడీఎం శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, వీరారావు, మల్లేశం పాల్గొన్నారు. – సాక్షి, నెట్‌వర్క్


వరంగల్ : క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న డీడీఎం పద్మావతి, కార్యదర్శి నిర్మల


హసన్‌పర్తి: ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు


కాజీపేట : సాంస్కృతిక ప్రదర్శనలో పిల్లలు



ఖిలావరంగల్‌లో..


నయింనగర్: కేయూ రోడ్ ఏకశిల స్కూల్‌లో..


మడికొండలో..


కేయూ క్యాంపస్ : పరిపాలనాభవనంలో..


ముస్తాబైన వరంగల్ లేబర్‌కాలనీలోని సీఎస్ఐ చర్చి


హన్మకొండనలోని సెంటినరీ బాప్టిస్టు చర్చి


సుబేదారిలోని సెయింట్ మేరి చర్చి

ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

● వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

హన్మకొండ అర్బన్ : ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ (టీజీఓ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర కార్యవర్గంలో చోటు సాధించిన జిల్లాకు చెందిన పలువురు నాయకులు మంగళవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీజీఓ రాష్ట్ర కార్యవర్గంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న జగన్‌మోహన్‌రావుతో పాటు మరో నలుగురు ఎన్నిక కావడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో టీజీఓ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీజీఓ నేతలు

పదేళ్లలో ఎందుకు భర్తీ చేయలేదు

హన్మకొండ చౌరస్తా: పదేళ్లపాలనలో ఎంజీఎం ఆస్పత్రిలో వైద్యుల కొరత ఉన్నప్పటికీ ఎందుకు భర్తీ చేయలేదో మాజీ మంత్రి హరీష్‌రావు సమాధానం చెప్పాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రశ్నించారు. సోమవారం హనుమకొండకు విచ్చేసిన హరీష్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చేసిన ఆరోపణలపై ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు. ప్రజాప్రభుత్వం ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.

జవాబుదారీగా ఉండాలి

● బల్దియా మేయర్ గుండు సుధారాణి


మాట్లాడుతున్న మేయర్ సుధారాణి

వరంగల్ అర్బన్ : బల్దియాకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు సమగ్ర సమాచారంతో జవాబుదారీగా ఉండాలని బల్దియా మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. ఈనెల 30 బల్దియా కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో అన్ని విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో తగు సూచనలు చేశారు. నగరంలో మంచినీటి సరఫరా, లీకేజీల అరికట్టుట, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సమావేశంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి డీఎఫ్ఓ శంకర్‌లింగం, హెచ్ఓ రమేష్ ఇన్‌చార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ ఈ ఈలు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సాధికారత చేకూరుతేనే న్యాయం

హన్మకొండ : వినియోగదారుడికి సాధికారత చేకూరుతేనే, వినియోగదారుడు శక్తివంతుడైనప్పుడే న్యాయం జరుగుతుందని వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్‌చైర్మన్ అండ్ అడ్వైజర్ డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. స్వధార్ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న మహిళలు, సిబ్బందికి వినియోగదారులు హక్కుల చట్టం-2019, రక్షణ, బాధ్యతలపై అవగాహన సదస్సు జరిగింది.

భూ దందాల్లో పాల్గొంటే కఠిన చర్యలు

వరంగల్ క్రైం : రౌడీషీటర్లు భూ తగాదాలు, దందాల్లో పాల్గొంటే కఠిన చర్యలు ఉంటాయని సుబేదారి సీఐ సత్యనారాయణరెడ్డి హెచ్చరించారు. మంగళవారం స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా, భూకబ్జాలకు పాల్పడినా, సెటిల్‌మెంట్‌లు చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌తో పేదలకు అన్యాయం

కేయూ క్యాంపస్ : ఈడబ్ల్యూఎస్‌కు అమలు చేయనున్న 10 శాతం రిజర్వేషన్ల వల్ల ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని స్వేరో స్టూడెంట్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ అన్నారు. కేయూలోని బుద్దుని విగ్రహం వద్ద పోస్టర్‌ను విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

సన్మానం

హన్మకొండ అర్బన్ : నగరంలోని 49వ డివిజన్‌కు చెందిన తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు డప్పు శ్రీనును హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం యువ కళావాహిని, సారిపల్లి కొండలరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

కెరియర్ పాయింట్ ఫెయిర్‌వెల్ వేడుకలు

కాజీపేట అర్బన్ : కెరియర్ పాయింట్ సీనియర్ విద్యార్థుల ఫెయిర్‌వెల్ వేడుకలను కెరియర్ పాయింట్ ఇన్ఫినిటి ఆర్ ఆర్-25 పేరిట మంగళవారం హంటర్‌రోడ్డులో ఘనంగా నిర్వహించారు. కెరియర్ పాయింట్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ, మెడిసిన్‌లలో సీటు సాధించడం అభినందనీయమని నిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శివంపవర్ అన్నారు.

రాత పరీక్ష లేకుండా క్రమబద్ధీకరించాలి

హన్మకొండ అర్బన్ : వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంలు, ఇతర అన్ని రకాల ఏఎన్ఎంలను రాత పరీక్ష లేకుండా యథావిధిగా రెగ్యులర్ చేయాలని వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వారు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజును కలిసి వినతిపత్రం అందజేశారు.

పెండింగ్ ఫీజులను వెంటనే విడుదల చేయాలి

కేయూ క్యాంపస్ : రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కన్నం సునీల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎదుట టీఎస్ఎఫ్ అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

ఖిలా వరంగల్: అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేసి కాపాడాలని సీపీఎం రంగశాయిపేట ఏరియా కార్యదర్శి నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. మంగళవారం బెస్తం చెరువు, లక్ష్మీపురం ప్రాంతాల్లోని 326, 241 సర్వేనంబర్లలో రెండెకరాల ప్రభుత్వ శిఖం భూమిని తప్పుడు పత్రాలు సృష్టించి రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ నాగేశ్వర్‌రావును ఆమె కలిసి వినతిపత్రం అందజేశారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

న్యూశాయంపేట : గ్రేటర్ పరిధిలోని 36వ డివిజన్ చింతల్ బ్రిడ్జి ప్రక్కన నివాసం ఉంటున్న మహ్మద్ దస్తగిరి ఇల్లు మంగళవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఉన్న టీవీ, ఫ్రీజ్, మంచాలు, సోఫా, బట్టలు ఇంట్లోని అనేక వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. మంటలను ఆర్పేందుకు దస్తగిరి ప్రయత్నించగా అతనికి మంటలు తగిలి గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఎంజీఎం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మిల్స్‌కాలనీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, మసూద్ కాలిపోయిన ఇంటిని పరిశీలించారు.

జాతీయస్థాయి పోటీలకు కేవీ విద్యార్థిని

ఖిలా వరంగల్: చత్తీస్‌గఢ్‌లోని కోర్బా స్టేడియంలో ఈ నెల 24 నుంచి 29 వరకు జరగనున్న జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం టీంలో వరంగల్ కరీమాబాద్‌కు చెందిన కేవీ స్కూల్ విద్యార్థిని ఎండీ.రిజ్వాన ఆడనుంది. రిజ్వానాను స్కూల్ ప్రిన్సిపాల్ దాసి సతీష్‌మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, డైరెక్టర్ రజని, అభినందించారు.

రాజ్యాంగాన్ని మార్చాలని యత్నిస్తే క్షమించరు

కేయూ క్యాంపస్: రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నిస్తే ప్రజలు క్షమించే పరిస్థితి ఉండబోదని పాలమూరు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వంగరి భూమయ్య అన్నారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీలోని రాజనీతి శాస్త్ర విభాగంలో విభాగం అధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం-సమకాలీన పరిస్థితులు అనే అంశంపై భూమయ్య విస్తృతోపన్యాసం చేశారు.

డిగ్రీ పరీక్షల ఫీజు తగ్గించాలి

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని మూడు రోజుల క్రితం విడుదల చేసిన డిగ్రీ ఇయర్ వైజ్ బ్యాక్ లాగ్ సబ్జెక్టుల పరీక్షల ఫీజు తగ్గించాలని కేయూ బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బీఎస్ఎఫ్) నాయకులు మంగళవారం కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై వీసీ సానుకూలంగా స్పందించినట్లు అయన తెలిపారు.

పారా మెడికల్ పోస్టులను భర్తీ చేయాలి

వరంగల్ : జిల్లాలోని నర్సంపేటలో ఉన్న మెడికల్ కాలేజీలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేస్తున్న పారా మెడికల్ పోస్టులను దొడ్డి దారిన కాకుండా పారదర్శకంగా భర్తీ చేయాలని డీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్ కోరారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ సత్య శారదను కలిసి వినతిపత్రం సమర్పించారు.

బుల్లెట్ వాహనాలపై ప్రత్యేక దృష్టి

కాజీపేట: సైలెన్సర్లను మార్చుకుని కాజీపేటలో భారీ శబ్దాలతో తిరుగుతున్న బుల్లెట్ వాహనాలపై కొద్ది రోజులుగా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి కొరడా ఝుళిపిస్తున్నారు. పట్టణ రహదారులపై వేగంగా దూసుకెళ్లడంతో పాటు భారీ శబ్దాలు చేస్తూ బాటసారులతో పాటు వాహనదారులను కుర్రకారు భయాందోళనలకు గురి చేస్తున్నారు. వాహనాలను స్టేషన్‌కు తరలించి సైలెన్సర్లను తొలగింపజేస్తున్నారు.

గంజాయి కేసులో ఇద్దరి అరెస్ట్

ఖిలా వరంగల్ : అక్రమంగా నిల్వ చేసి గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మిల్స్ కాలనీ సీఐ వెంకటరత్నం తెలిపారు. హంటర్ రోడ్డు గణపతి కళాశాల సమీపంలోని జాతీయ రహదారిపై ఇద్దరు యువకులు గంజాయి విక్రయిస్తున్నట్లు పక్కా సమాచారం అందింది. సోమవారం రాత్రి నార్కొటిక్, మిల్స్‌కాలనీ పోలీసులు సంయుక్త దాడి చేశారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన మంద పవన్‌కుమార్, హన్మకొండ జిల్లా బీమారం గ్రామానికి చెందిన సుంచు రాహుల్‌ను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.17,500ల విలువైన 700 గ్రాముల ఎండుగంజాయిని స్వాధీన పర్చుకున్నారు.

ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి : ఏసీపీ

మామునూరు: పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, పోలీసులపై ఉన్న నమ్మకం తగ్గట్టుగా పనిచేయాలని మామునూరు ఏసీపీ తిరుపతి ఆదేశించారు. మంగళవారం మామునూరు పోలీస్‌స్టేషన్‌ను ఏసీపీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు పట్టిక, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీషీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, దర్యాప్తులో ఉన్న కేసుల వివరాలను ఇన్‌స్పెక్టర్ రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాల నివారణకు గస్తీని పెంచాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించేలా వాహనచోదకులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఏసీపీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై కృష్ణవేణి, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.


స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఏసీపీ తిరుపతి

ఎలైట్ స్కూల్‌లో గ్రీన్ డే వేడుకలు



హన్మకొండ: హనుమకొండ ఎన్జీవోస్ కాలనీ-2 100 ఫీట్ల రోడ్‌లోని ఎలైట్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో మంగళవారం గ్రీన్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్కూల్‌ను ఆకుపచ్చ రంగుల బెలూన్లు, ఇతర వస్తువులతో ముస్తాబ్ చేశారు. విద్యార్థులు ఆకుపచ్చ దుస్తులు ధరించి సందడి చేశారు. విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణంపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మాడుగుల రాజిరెడ్డి, కరస్పాండెంట్ హరితరెడ్డి, టీచర్స్, విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

బాల్యం నుంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలి


మాట్లాడుతున్న జెడీ లక్ష్మీనారాయణ

హసన్‌పర్తి: బాల్యం నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని సీబీఐ రిటైర్డ్ డైరెక్టర్ జె.డీ.లక్ష్మీనారాయణ అన్నారు. 65వ డివిజన్ ఎల్లాపురంలోని ఎస్పీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఈ.సీ.జీ లో భాగంగా మంగళవారం జ్ఞానసంహిత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాఠశాల అంటే కేవలం విద్య బోధించేది మాత్రమే కాదని మానవీయ విలువలతో కూడిన విద్యనందించినప్పుడే సమాజ శ్రేయస్సు కోరే పౌరులుగా తయారవుతారని అన్నారు. నీట్‌లో రెండో ర్యాంక్ సాధించిన పూర్వ విద్యార్థి శ్రీరాంనాయక్‌ను శాలువతో సత్కరించారు. పాఠశాల డైరెక్టర్ జగన్మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.